


# నవభూమి వరంగల్

అనుబంధం

06 ఫిబ్రవరి,2025 గురువారం పేజీలు:5

www.epaper.navabhoomi.in


### 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటానికి

# ఫలితం లభించింది

- మాదిగ,మాదిగ ఉపకులాల కళలు సాకారమైనాయి
- అసమానతలను సరి చేయడమే వర్గీకరణ ముఖ్య ఉద్దేశం
- మాజీ ఉప ముఖ్య మంత్రి,స్టేషన్ ఘనపూర్
- ఎమ్మెల్యే,కడియం.శ్రీహరి



**జనగామ నవభూమి ఫిబ్రవరి 05** షెడ్యూల్ కులాల వర్గీకరణకు చట్టబద్ధతను కల్పించడంతో పాటు షెడ్యూల్ కులాలను ఏ.బీ.సీ కేటగిరీలుగా రిజర్వేషన్లు అమలు చేస్తామని ప్రకటించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాదిగ మాదిగ ఉపకులాల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలను తెలుపు తున్నామని మాజీఉపముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ఎమ్మెల్యేకడియం.శ్రీహరి,వరంగల్ పార్లమెంట్ న భ్యురాలు డాక్టర్. కడియం. కావ్యలు తెలిపారు. ఈసందర్భంగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి స్టేషన్ఘనపూర్ ఎమ్మెల్యేతో కలసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు బుధవారం పాలాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కడియం.శ్రీహరి మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగఫలాలు రిజర్వేషన్లు జనాభా దామాషా ప్రకారం అమలు కావాలని అన్ని వర్గాలకు అందాలని గత 30 సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో దండోరా ఉద్యమం జరిగిందని తెలిపారు. దండోరా ఉద్యమానికి అన్ని రాజకీయ పార్టీలు ప్రజాసంఘాలతో పాటు సమాజమంతా కూడా సంఘీభావం వ్యక్తం తెలిపిందన్నారు. గత 30 సంవత్సరాలుగా అన్నిప్రభుత్వాలు, రాజకీయపార్టీలుమద్దతు తెలిపినా కూడా కొన్ని న్యాయపరమైన సమస్యలతో వర్గీకరణ కాలేదని తెలిపారు 2024 ఆగస్టు ఒకటో తేదీన సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పు ఇచ్చిందని, ఏడుగురు న్యాయమూర్తులతో కూడిన ధర్మాశనం రాజ్యాంగానికి లోబడి వర్గీకరణను చేపట్ట వచ్చని వెల్లడించిందని తెలిపారు. తీర్పు వెలువడిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి కేబినెట్ సబ్ కమిటీని వేసి, దీనిపై ప్రజాభిప్రాయాన్ని సేకరించడానికి ఏకసభ్య కమిషన్ వేశారన్నారు. ఏకసభ్య కమిషన్ కేబినెట్ సబ్ కమిటీకి అందజేసిన నివేదికను సబ్ కమిటీ ఆమోదించి మంగళవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. అసెంబ్లీలో అన్ని రాజకీయ పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించడమే కాకుండా ఎస్సీ వర్గీకరణకు పూర్తి మద్దతు తెలిపారన్నారు. 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటానికి నిన్న ఫలితం లభించిందని మాదిగ మాదిగ ఉపకులాల కళ సాకారమైందని ఆనందంతో వ్యక్తం చేశారు. షెడ్యూల్ కులాల వర్గీకరణ ఎవరికి వ్యతిరేకం కాదని, షెడ్యూల్ కులాల్లో ఉన్న అందరం కూడా అన్నదమ్ములమేనని స్పష్టం చేశారు. షెడ్యూల్ కులాలలో ఉన్న అసమానతులను సరిచేయడమే వర్గీకరణ యొక్క ముఖ్య ఉద్దేశమని వివరించారు. చేవెళ్ల సభలో ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే షెడ్యూల్ కులాలకు 18 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని ప్రకటించారని తెలిపారు. అందుకు కాబట్టే జనాభా ప్రాతిపదికన తక్షణమే షెడ్యూల్ కులాల రిజర్వేషన్లను15నుండి18 శాతానికి పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారని అన్నారు. ఇది మాకు రాజ్యాంగం కల్పించిన హక్కు అని ఎవరో బిక్ష పెట్టాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. హక్కును మాత్రమే అడుగుతున్నామని జనాభా ప్రకారమే రిజర్వేషన్లు పెంచి ఏమాత్రం కాలయాపన లేకుండా తక్షణమే అమలుకు కార్యాచరణ రూపొందించాలని ప్రభుత్వాన్ని కోరామని తెలిపారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా ఏరాష్ట్ర ప్రభుత్వం ముందుకు రాని సమయంలో తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు వచ్చి వర్గీకరణను అమలు చేసే ప్రణాళికను రూపొందించడం సంతోషించదగిన విషయమని తెలిపారు. దేశంలో సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా ఎవరైతే వెనుకబడి ఉన్నారో, అనేక దశాబ్దాలుగా అణిచివేయబడి ఉన్నారో, గ్రామాలలో అంటరానితనాన్ని అనుభవిస్తున్నారో, అవమానాలను భరిస్తున్నారో వాళ్లందరికీ జీవితంపై భరోసా కల్పించేందుకు రాజ్యాంగంలో విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లు కల్పించి సమానత్వాన్ని సాధించే దిశగా రిజర్వేషన్లు పొందుపరచడం జరిగిందని వెల్లడించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మనందరికీ ఆరాధ్య దైవమని రాజ్యాంగం ద్వారా రిజర్వేషన్లు సంక్రమించడం ద్వారానే ఈరోజు దళితుల జీవితాల్లో వెలుగులను నిండాయని తెలిపారు. 30 ఏళ్ల పాటు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో దండోరా ఉద్యమానికి నాయకత్వం వహించి అనేక రకాల ఒడిదుడుకులనుఎదుర్కొనివర్గీకరణ సాధించేంతవరకు ఉద్యమానికినాయకత్వం వహించిన మందకృష్ణ మాదిగకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూన్నామన్నారు . 30 సంవత్సరాల పోరాటానికి, సుప్రీంకోర్టు తీర్పును శిరసావహిస్తూ వర్గీకరణకు చట్ట బద్ధతను కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలుతెలుపుతున్నామన్నారు ఈకార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### అర్హులైన పేదలందరికి ఆత్మీయ

# భరోసా అందించాలి

- సిపిఎం జిల్లా నాయకులు చిట్యాల సోమన్న



**పాలకుర్తి నవభూమి జనవరి 05** జిల్లాలోని పాలకుర్తి మండల కేంద్రంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ స్మారక భవనంలో సిపిఎం జిల్లా నాయకులు చిట్యాల సోమన్న బుధవారం పాలకుర్తి సీపీఎం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు అర్హులైన మహిళలందరికీ ఆత్మీయ భరోసా కల్పిస్తామని అధికారంలోకి వచ్చాక ఆత్మీయ భరోసా కు ఉపాధి హామీకి లింకుపెట్టి ఉపాధి హామీకూలి పనికి పోయినవారికి మాత్రమే పథకం వర్తిస్తుంది అనడం సరి అయినది కాదని,ఇటువంటి అంశాలను లింకు పెట్టకుండ ప్రజల ఆర్థిక స్థితిగతుల ఆధారంగా ఆత్మీయ భరోసా అమలు చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం గడిచినప్పటికీ పేదలకు ఇస్తానన్న ఇందిరమ్మ ఇండ్లకు సర్వేల పేరుతో కాలయాపన చేస్తుందన్నారు. ఇండ్ల లబ్ధిదారుల సర్వే పారదర్శంగా జరగలేదని వాస్తవ లబ్ధిదారులను గుర్తించలేక పోయారన్నారు. పాత పెన్షన్ పెంపు లేకపోగా కొత్త పెన్షన్ ఊసులేదని , ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన పథకాలు 100 రోజుల్లో పూర్తి చేస్తామని ,ఇప్పటికీ అమలు చేయలేక పోవడం ప్రభుత్వ అసమార్థతనానికి నిదర్శనం అన్నారు. మహిళలకు ఇస్తామన్న ఆత్మీయ భరోసా పథకం వాస్తవ లబ్ధిదారులకు చేరే విధంగా కృషి జరగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి విగ్నేష్, చందు, సిహెచ్ రాజు, ఎం.సాయి కిరణ్, పి.అజిత్, జి.అనిల్, రాజు,నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.



# రోబోటిక్స్ సర్జరీ యూనిట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పాలకుర్తి ఎమ్మెల్యే



పాలకుర్తి ఎమ్మెల్యే,మామీడాల.యశస్విని రెడ్డి

**పాలకుర్తి నవభూమి ఫిబ్రవరి 05** హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ రోడ్ నంబర్ 12లోని రెనోవా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆర్థోపెడిక్స్ అండ్ రోబోటిక్స్ సర్జరీయూనిట్ నూతన ప్రారంభోత్సవ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి.శ్రీనివాస్ రెడ్డితో కలసి పాలకుర్తి ఎమ్మెల్యే మామీడాల యశస్విని రెడ్డి పాల్గొన్నారు.ఈసందర్భంగా వారు ఆసుపత్రి సౌకర్యాలు రోబోటిక్ సర్జరీ టెక్నాలజీ గురించి తెలుసు కున్నారు. అదనంగా ఈ యూనిట్ ద్వారా ప్రజలకు అధునాతన వైద్య సేవలు అందుబాటులోకి రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ మువ్వ విజయ్ బాబు పలువురు వైద్యులు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు..

# వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు ప్రణాళికలు

## గ్రామాల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన మండల అధికారులు

**కాటారం,ఫిబ్రవరి 5 నవభూమి :**కాటారం మండలంలో పలు గ్రామాలలో త్రాగు నీటి సరఫరా ను బుధవారం రోజున మండల అధికారులు పర్యవేక్షించారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం లోని ఆదివారం పేట, గుమ్మళ్లపల్లి,ఓడిపిలవంచ,వీరాపూర్ తదితర గ్రామ పంచాయతీ లలో మండల అధికారులు త్రాగు నీరు సరఫరా,భగీరథ వాటర్,వాటర్ ట్యాంక్ లు,బోరేవెల్ లను పరిశీలించి పలు సూచనలు చేశారు.గ్రామాల్లో ప్రజలు నుండి నీటి సరఫరా పై వచ్చిన పిర్యాదుల మేరకు అధికారులు స్పందించి వెంటనే మరమ్మతులు చేపట్టి ఆయా గ్రామాల్లో నీటి సరఫరా అయ్యే విధంగ చర్యలు తీసు కుంటానని తెలియజేసారు.రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తుగా గ్రామాల్లో ప్రత్యేక డ్రైవ్ లు నిర్వహిస్తున్నట్లు మండల పంచాయతీ అధికారి వీరస్వామి తెలిపాడు.తాగునీటి పథకాల కు పరిశీలించి,రక్షిత నీటి పథకాలు,పైప్ లైన్ ల లీకేజీల పై ఆరా తీశారు.చెడిపోయిన చేతి పంపులు,బోర్లను సందర్శించి మరమ్మతుల పై గ్రామస్థులతో చర్చించారు.ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి వీరస్వామి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రాజశేఖర్,గ్రామ పంచాయతీ ల కార్యదర్శులు,మిషన్ భగీరథ సిబ్బంది,గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## మెనూ ప్రకారం విద్యార్థులకు

# భోజనాన్ని అందించాలి

◆ వచ్చే పది ఫలితాల్లో ఉన్నత శ్రేణిలో ఉత్తీర్ణత సాధించాలి:జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ నవభూమి ఫిబ్రవరి 05** మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులనుఆదేశించారు.బుధవారం జిల్లాలోని రఘునాథపల్లి మండలం ఖిలాషాపూర్ పరిధిలో గల కేజీబీవీ పాఠశాలను కలెక్టర్ సందర్శించి ఆకస్మిక తనిఖీ చేపట్టారు.ఈసందర్భంగా ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరు రిజిస్టర్లను సరుకుల నిల్వ రిజిస్టర్లును అకౌంట్ రిజిస్టర్లను పరిశీలించి ఎప్పటి కప్పుడు సక్రమంగా రిజిస్టర్లను నిర్వ హించాలని ప్రతి రోజూ సమయపాలన ఖచ్చితంగా పాటించాలని సూచించారు.అలాగే సరుకుల నిల్వ గదిని పర్యవేక్షించి కూరగాయలు ఆకుకూరలు బియ్యం బస్తాలను గుడ్ల నాణ్యతను పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు.అదే విధంగా వంట గదిని పరిశీలించి పరిశుభ్రతా చర్యలను అనుసరించాలని వండే విధానంలో నాణ్యతా ప్రమాణాలు తప్పని సరిగా పాటించాలని ప్రతిరోజూ మెనూ ప్రకారం వంట చేయాలని పోషకాలతో కూడిన శుచిరుచికరమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని ఆదేశించారు.అనంతరం 8వ తరగతి విద్యార్థులతో కలెక్టర్ ముఖాముఖి అయ్యారు. వారికి అందించే భోజనం, తదితర సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. నిన్న నిర్వహించిన మాక్ టెస్ట్ లోని గణితం సబ్జెక్టులో వచ్చిన మార్కుల గురించి ఎఫ్ఏ-2, ఎస్ఏ-2 మార్కుల గురించి తెలుసుకొని ప్రత్యేక తరగతులు నిర్వ హిస్తున్నారా? వాటిలో ఏ ఏ సబ్జెక్టులపై ఎక్కువ శ్రద్ధ వహిస్తున్నారు? అని ఆరా తీశారు.ఈక్రమంలో గణితంలోని వివిధ అంశాలపై క్లుప్తంగా సాధన చేయించాలని, హిందీ, సంఘీకం సబ్జెక్టులు, అలాగే వెనుక పడి ఉన్న ఏదేని సబ్జెక్టులపై ఎక్కువ శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు.అదే విధంగా విద్యార్థినులకు సూచిస్తూ.వచ్చే పది ఫలితాల్లో ఉన్నత శ్రేణిలో ఉత్తీర్ణత సాధించాలన్నారు.ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, మంచిగా నిద్రించాలని సమయానికి ఆహారాన్ని తీసుకోవాలని బలవర్ధకంగా ఉండాలని తద్వారా చదువుపై మరింత ఆసక్తి కలుగు తుందని తెలిపారు.అలాగే పాఠశాలలో ఫిర్యాదు పెట్టెను ( క%శీ%ప్లాయింట్ బాక్స్)ను ఏర్పాటు చేయాలని ఎంపిడిఓను ఆదేశించారు.ఈతనిఖీలో కలెక్టర్ వెంట స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, జీసీడీఓ గౌసియా బేగం ఎంపిడిఓ శ్రీనివాసులు ఉపాధ్యాయులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బిసి,ఎస్సి ఎస్టి మైనారిటీ బడుగు బలహీన వర్గాల అభివృద్ధే

# కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

◆ ఎన్ఎస్‌యుఐ జిల్లా అద్యక్షులు చిలువేరు అభిగౌడ్

**జనగామ నవభూమి ఫిబ్రవరి 05** జిల్లా కేంద్రంలో కాంగ్రెస్పార్టీ టీపిసిసి ఓబీసీ విభాగం చైర్మన్ తెలంగాణ రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ నూతి.శ్రీకాంత్ గౌడ్ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు లొక్కుంట్ల.ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల చిత్ర పటాలకు పాలాభిషేకంతో స్వీట్లను పంపిణి చేస్తూ ఘనంగా సంబరాలను చేసుకోవడం జరిగిందని ఎన్ఎస్యుఐ జిల్లా అధ్యక్షులు చిలువేరు.అభీగౌడ్లు తెలిపారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ,లోక్సభ ప్రదాన ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధి, సిఎం రేవంత్ రెడ్డి, పిసీసీఅద్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,బీసీసంక్షేమశాఖమంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ నూతి.శ్రీకాంత్ గౌడ్, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్రెడ్డిల.చిత్రపటాలకు పాలాభిషేక%శీ%తో స్వీట్లను పంపిణీ చేస్తూ సంబరాలు నిర్వహించడం జరిగిందన్నారు భారత్ జోడో యాత్ర ద్వారా దేశవ్యాప్తంగా ఉన్నటువంటి బడుగు బలహీనవర్గాల కష్టాలను తెలుసుకున్న అగ్ర నాయకులు రాహుల్ గాంధీ, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వస్తే తప్పకుండా కులగనను చేపిస్తామని కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో చెప్పిన విధంగా ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటామని చెప్పినారన్నా రు.ఈనేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడ్డ సంవత్సర కాలంలోనే బీసీకులగనన చేపట్టి అదేవిధంగా గత కొన్నిఏళు ్లగా ఉన్నటువంటి వర్గీకరణకు సంబంధించిన అంశాన్ని కూడా అసెంబ్లీలో తీర్మానించడం సంతోషదాయకనన్నారు.బీజేపీ బిఆర్ఎస్ నాయకులు కేటీఆర్కు బీసీ బహుజనులకు ఈ కులగణనతో జరుగుతున్న న్యాయాన్ని చూసి ఓర్చుకోలేక దయ్యాలు వేదాలుగా వల్లించినట్లుగా ఉందన్నారు. దొంగే దొంగ దొంగన్నట్టుగా వారువ్యవహరిస్తున్నతీరును పూర్తిగా ఖండిస్తున్నామన్నారు. తప్పకుండా ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలొని బీసీల%శీ%దరకి ప్రజా ప్రబుత్వంతోనే న్యాయం జరుగు తుందనీ తెలిపారు.ధేశంలో బిజెపిప్రభుత్వం అదికారంలోనే ఉన్నది కాబట్టి తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వాన్ని అదర్శంగా తీసుకొని ధేశంలోని మొత్తంగా కులగణన జరపాలని డిమండ్ చేస్తున్నామన్నారు. దేశంలోనే మొట్టమొదటి సారిగా ఇక్కడి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలొ కులగణన జరిపి దేశానికే ఒక రొల్ మోడల్గా నిలిచిందన్నారు.ఈకార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు దూడల సిద్దయ్య గౌడ్,కాంగ్రేస్ పార్టి చేనేత విభాగం జిల్లా చైర్మన్ సామల పరమేశ్వర్,బీసీసెల్ కోఅర్డినేటర్ కర్రె.రాజ శేఖర్,డీసీసి కార్యధర్శి దామెర.నాగరాజు మాజి కౌన్సిలర్ ఆకుల.లక్ష్మయ్య ,జిల్లా నాయకులు దోర్నాల.వెంకన్న,మోర్తాల ప్రభాకర్, జాయ మల్లేష్, ఓబిసీ జిల్లా నాయకులు చెరుకూరి.శ్రీనివాస్ తెలీజీర్ వెంకటేష్ యాదవ్ నాయకులుకుకట్ల.గణెష్, బండి.రాకేష్ గౌడ్,రామ్ చందర్,నాంపల్లి అశోక్,యాసీన్,సంతోష్ శ్రావన్ తదితరులు పాల్గోన్నారు.



## ఆర్ఆర్‌బి, ఎస్ఎస్‌సి బ్యాంకింగ్ పరీక్షల కోసం 100 రోజుల ఉచిత శిక్షణ

**మహబూబాబాద్ టౌన్, ఫిబ్రవరి 05,నవభూమి:** ఆర్ ఆర్ బి, ఎస్ ఎస్ సి, బ్యాంకింగ్ రిక్రూట్మెంట్ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు 100 రోజుల పాటు ఉచిత శిక్షణను అందించనున్నట్లు స్టడీ సర్కిల్ డైరెక్టర్ డా: ఎం పి వి ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ, అర్హత గల అభ్యర్థులు www.tgbcstudycircle.cgg.gov.in వెబ్‌సైట్ ద్వారా ఫిబ్రవరి 9వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. అయితే, తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.1,50,000, పట్టణ ప్రాంతాల్లో రూ.2,00,000/- మించరాదు అని స్పష్టం చేశారు. అభ్యర్థుల ఇంటర్మీడియట్ లేదా డిగ్రీలో పొందిన మార్కులు, రిజర్వేషన్ నిబంధనలు ఆధారంగా ఎంపిక జరుగుతుందని వివరించారు. ఫిబ్రవరి 12 నుండి 14 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహించనున్నట్లు, ఫిబ్రవరి 15 నుండి ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభం కానున్నట్లు తెలిపారు.మరిన్ని వివరాల కోసం 0870-2571192, 040-24071178 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

## మెడికల్ కాలేజ్ భవన నిర్మాణాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్





**మహబూబాబాద్ నవభూమి:** మహబూబాబాద్ పట్టణ పరిధిలో నిర్మాణంలో ఉన్న మెడికల్ కాలేజ్ భవన పనులను బుధవారం జిల్లా కలెక్టర్ %ుడ% మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణంలో ఉన్న బ్లాకులను పరిశీలించి, షెడ్యూల్‌కు అనుగుణంగా ఎలాంటి జాప్యం లేకుండా నాణ్యంగా, వేగంగా పనులను పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు.ప్రస్తుతం నిర్వహణలో ఉన్న మెడికల్ కాలేజ్ వసతి గృహంలో వైద్య విద్యార్థులకు త్రాగునీరు సరఫరా, విద్యుత్ సదుపాయాలు తదితర అవసరాలను తీర్చేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కాలేజ్ ప్రిన్సిపల్‌ను ఆదేశించారు.సాధ్యమైనంత త్వరగా భవన నిర్మాణాన్ని పూర్తి చేసి, విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాల్సిందిగా కోరారు.కలెక్టర్‌తో పాటు వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లకావత్ వెంకట్, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు, మెడికల్ కాలేజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలు ప్రభుత్వ పాఠశాలలలోనే నిర్వహించాలి

### ఎస్ఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు బొడ్డు స్మరన్ డిమాండ్



**కాటారం,ఫిబ్రవరి 5 నవభూమి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో బుధవారం రోజు ఎస్ఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు బొడ్డు స్మరన్ మాట్లాడుతూ జిల్లాలో ప్రైవేటు పాఠశాలలకు టెన్త్ ఎగ్జామ్ నిర్వహించే సెంటర్లను ఇవ్వద్దని,దానివల్ల ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న విద్యార్థులు నష్ట పోతున్నారని,ఆ యాజమాన్యాలు వాటికి సాను కూలంగా వ్యవహరిస్తూ ప్రైవేటు పాఠశాల విద్యార్థులను నష్టం చేసే విధంగా ప్రయత్నాలు చేస్తున్నాయని,ప్రభుత్వ పాఠశాలలు ఉన్నప్పటికి సరిపోయే వసతులు ఉన్నప్పటికీ పాఠశాలలకు ఎగ్జామినేషన్ సెంటర్ ఇవ్వడం సరైంది కాదని అన్నాడు. తక్షణమే జిల్లాలో ప్రభుత్వ పాఠశాల లకు అవసరమైతే మౌలిక వసతులు కల్పించి ప్రభుత్వ పాఠశాలలోనే పదవ తరగతి పరీక్షలను రాసే విధంగా జిల్లా విద్యాశాఖ తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ జిల్లా శాఖ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలను ఉదృతం చేస్తామని హెచ్చరించారు.

### నూతన సాంకేతిక పద్ధతులతో

# వ్యవసాయం చేయాలి

- ఒకే పంట కాకుండా కొత్త పంటలను కూడా సాగు చేయాలి
- కిసాన్ మేళా వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శన
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్





**జనగామ నవభూమి ఫిబ్రవరి 05** నూతన సాంకేతికతను ఉపయోగించుకొని కొత్త పంటలను సాగు చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ రైతులకు సూచించారు.బుధవారం, జిల్లాలోని రఘునాథపల్లి మండలం నిడిగొండ గ్రామంలో కేంద్రీయ పత్తి పరిశోధన సంస్థ, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో కిసాన్ మేళా, వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ, మారుతున్న కాలానికి అనుగుణంగా రైతులు నూతన సాంకేతిక పద్ధతులతో వ్యవసాయం చేయాలని, అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు చేస్తే పంట దిగుబడి పెరుగుతుందని, ఎప్పుడు ఒకేపంట కాకుండా కొత్తపంటలను సాగు చేయాలని, వరిలో సన్న రకం సాగు పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.అలాగే వ్యవసాయ శాస్త్రవేత్తలు అందించే సలహాలు, సూచనలను శ్రద్ధతో వినాలని, వాటిని అనుసరించాలని సూచించారు.జిల్లాలోని మూడు నియోజకవర్గాల వారీగా ధాన్యం కొనుగోళ్లలో ఉన్నత స్థానంలో ఉన్నామని కోతులు అడవి పందులు పక్షుల బెడద నుంచి పంటలను నూతన సాంకేతిక పరిజ్ఞానంతో రక్షించుకోవాలని తెలిపారు.ఆయిల్ పామ్ పంటను కూడా సాగు చేయడం జరుగుతుందని, ఇందు కోసం జిల్లాలోని మూడు నియోజకవర్గాల వారీగా పంట సేకరణ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు చేపట్టామని, అదే విధంగా డాట్ సెంటర్ కోసం ప్రతిపాదనలను కూడా పంపిస్తామని వెల్లడించారు.అంతకుముందు కిసాన్ మేళా వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శనలో భాగంగా పశు సంవర్థక శాఖ ఉద్యానవన శాఖ అలాగే వివిధ కంపెనీల విత్తనాలు ఎరువులు సాంకేతిక ఉత్పత్తులు జామాయిల్ పంటల ద్వారా సహజ సిద్ధంగా తయారయ్యే సిర్పూర్ పేపర్ వ్యవసాయ రుణాలు వ్యవసాయ పనిముట్లు అపరాలు జనప నార పంట తదితర ఉత్పత్తుల స్టాళ్లను సందర్శించి ప్రారంభించినారు. సంబంధిత వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో డీఏఓ రామారావు నాయక్ వ్యవసాయ విశ్వవిద్యాలయం సహ పరిశోధన సంచాలకులు డా. ఉమా రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన ఏరువాక కేంద్రం, ప్రధాన శాస్త్రవేత్తలు డా. బి. అనిల్ కుమార్, వీరన్న, సతీష్ చంద్ర, ఉద్యాన వన శాఖ అధికారి శ్రీధర్ రావు, పశుసంవర్ధక శాఖ అధికారి రాధా కిషన్, ఎల్డీఎం శ్రీధర్, తహసీల్దార్ మోసిన్, అధిక సంఖ్యలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్టా వారి ఐ పాస్ పుస్తకాల వితరణ

- దాట్ల ఆంగ్ల ఉపాధ్యాయుడు కొంపెల్లి రామయ్య









**దంతాలపల్లి ఫిబ్రవరి 5 నవభూమి :** మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దాట్లలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొమ్మవరపు కృష్ణయ్య అధ్యక్షతన ఎల్టా జిల్లా ప్రధాన కార్యదర్శి రాంమోహన్, మండల కన్వీనర్ సురేష్ కుమార్, దేవ్లా ఉపాధ్యాయుల సమక్షంలో రాష్ట్ర స్థాయిలో రూపొందించిన ఎల్టా ఐ పాస్ బుక్స్ ను పదవ తరగతి విద్యార్థులకు ఆంగ్ల ఉపాధ్యాయుడు కొంపెల్లి రామయ్య డొనేట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా హెచ్ ఎం మాట్లాడుతూ ఈ ఐ పాస్ బుక్స్ ప్రణాళిక బద్ధంగా చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయని, ఆంగ్లంలో వంద శాతం ఫలితాలు సాధించ వచ్చని, రామయ్య కు అభినందనలు తెలియ చేసారు. ఈ సందర్భంగా ఎల్టా జిల్లా ప్రధాన కార్యదర్శి రాంమోహన్ ఐ పాస్ పుస్తకంపై సంపూర్ణంగా అవగాహన కలిగించారు. తరువాత ఎల్టా మండల కన్వినర్ సురేష్ కుమార్ పదవ తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్ష ప్రశ్న పత్రం, దానిలో వచ్చే వివిధ అంశాలు, మార్కులు, రాసే విధానం చాలా చక్కగా వివరించారు. పిల్లలందరు ఎల్టా బాధ్యులు అందించిన విషయాలను చక్కగా విని అర్ధం చేసుకోవడం,ప్రేరణ పొందడం జరిగింది. ఈ సందర్భంగా కొంపెల్లి రామయ్య మాట్లాడుతూ మొదటి తరం విద్యా వంతుడిని అయిన నేను ఉపాధ్యాయుడిని అయినందుకు సంతోషిస్తున్నానని, పేద పిల్లలకు నా వంతు సహాయంగా ఎల్టా వారు తయారు చేసిన పుస్తకాలను అందించానని, పిల్లలు బాగా చదివి టాపర్గా నిలవాలని, ఈ కార్యక్రమానికి సహకరించిన మా హెచ్ ఎం కృష్ణయ్యకు, ఎల్టా బాధ్యులు రామ్మోహన్, సురేష్ కుమార్, దేవులా, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు స్వప్న, రమేష్, సునీత, సాయి కుమార్, రోషిణి, యాక స్వామి, రిషిత, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ స్టేషన్‌లో పట్టుబడిన వాహనాలకు వేలం పాట

## వేలం పాట నిర్వహించిన జిల్లా ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరెండెంట్ ఏం.లింగాచారి





**కాటారం,ఫిబ్రవరి 5 నవభూమి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రం లోనీ ఎక్సైజ్ స్టేషన్లో వివిధ కేసుల్లో పట్టు బడిన వాహనాలకు ప్రోహిబ్యూషన్,ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరెండెంట్ యం.లింగాచారి ఆద్వర్యంలో బుధవారం రోజున వేలం పాట నిర్వహించారు.ఈ వేలం పాటలో తొమ్మిది వాహనాలకు వేలం నిర్వహించగా తొమ్మిది వాహనాలు విక్రయాలు జరిగినట్లు తెలియజేసారు.తొమ్మిది వాహనాల ధర 88,000/- ఉండగా వేలం పాట ద్వారా 1,32,600/- ఆదాయం వచ్చినట్లు,17,508/- రూపాయల జీఎస్టీ వచ్చినట్లు కాటారం ఎక్సైజ్ ఎస్ఐ బి.కిష్టయ్య ఒక ప్రకటనలో తెలియజేసాడు. ఈ కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రోహిబ్యూషన్,ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరెండెంట్ లింగాచారి,కాటారం ఎక్సైజ్ ఎస్ఐ బి.కిష్టయ్య, ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది,వేలంపాట దారులు తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ సాఫ్ట్ బాల్ రాష్ట్ర స్థాయి పోటీలకు పాలకుర్తి మండల క్రీడాకారులు

**పాలకుర్తి నవభూమి జనవరి 05** జనగామ జిల్లా పాలకుర్తి మండలం కేంద్రానికి చెందిన క్రీడాకారులు, గత నెల 31న (శుక్రవారం) ప్రెస్టన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హై స్కూల్ గ్రౌండ్ జనగామలో జిల్లా స్థాయి సీనియర్ పురుషులు మరియు మహిళా సాఫ్ట్‌బాల్ సెలక్షన్స్ జరగుగా, పాలకుర్తి మండలానికి చెందిన బాలబోయిన సందీప్ చెన్నూర్, చిట్యాల రఘు పాలకుర్తి, కుమార్ ఈరవైన్ను, క్రీడాకారులు పాల్గొని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు.ఈ నెల 7, 8, 9తేదీలలో వరంగల్ జిల్లాలోని బొల్లికుంటలోని వాగ్దేవి గ్రూప్ అఫ్ ఇనిస్ట్యూట్ లో 11వ రాష్ట్ర స్థాయి సీనియర్ సాఫ్ట్ బాల్ ఛాంపియన్ షిప్ లో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు, సీనియర్ క్రీడాకారులు అభినందించారు.







# మహాశివరాత్రి జాతర బందోబస్తు ఏర్పాట్లు పరిశీలించిన ఎస్సై

## పాలకుర్తి ఎస్సై దూలం పవన్ కుమార్



**పాలకుర్తి నవభూమి జనవరి 05** జిల్లాలోని పాలకుర్తి శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఈనెల 25 నుండి మార్చి 01 వరకు నిర్వహించనున్న మహాశివరాత్రి జాతర బ్రహ్మోత్సవాల బందోబస్తు ఏర్పాట్ల కోసం బుధవారం పాలకుర్తి ఎస్సై దూలం పవన్ కుమార్ ఆలయంలోని కళ్యాణ మండపం. మెట్ల మార్గం, పరిసరాలను పరిశీలించారు.జాతరకు వచ్చే భక్తుల బందోబస్తుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆలయ అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ సూపర్డెంట్ వెంకటయ్య, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పెండింగ్ పనులను సత్వరమే పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ నవభూమి ఫిబ్రవరి 05** పెండింగ్లోని పనులను సత్వరమే పూర్తి చేయాలని పలు శాఖలకు సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషాషేక్ ఆదేశించారు.బుధవారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో రెవెన్యూ,జాతీయ రహదారులు, నీటి పారుదల శాఖ అధికారులతో ఆయా పెండింగ్ పనులపై కలెక్టర్ సమీక్ష సమావేశాన్నినిర్వహించారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లాలో భూసేకరణ ప్రక్రియ, నవాబుపేట రిజర్వాయర్, జాతీయ రహదారుల పెండింగ్ పనులు, తదితర అంశాలపై క్షుణ్ణంగా చర్చించి, ఆయా పెండింగ్ పనులను వేగవంతం చేసి, నిర్ణీత గడువులోగా త్వరితగతిన పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈసమీక్ష సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమాన్ నాయక్, ఆర్డీవోలు గోపీరాం, వెంకన్న, సర్వే %డ% లాండ్ రికార్డ్స్ ఏడీ మన్యంకొండ, ఎస్ఈలు, ఏఈలు, డీఈలు, ఈఈలు, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షుడు సంజీవరెడ్డికి చిరు సత్కారం

**కాటారం,ఫిబ్రవరి 5 నవభూమి :** పెద్దపల్లి:జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులుగా నియమితులైన కర్ర సంజీవరెడ్డి ని, పెద్దపెల్లి మాజీ శాసనసభ్యులు గుజ్జుల రామకృష్ణా రెడ్డి లను బుదవారం రోజున కాటారం మండల బీజేపీ పార్టీ నాయకులు పెద్దపల్లి లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు బొమ్మన భాస్కర్ రెడ్డి, పిలమర్రి సంపత్,ఫిల్మ్ సెన్సార్ బోర్డు సభ్యులు దుర్గం తిరుపతి,సీనియర్ నాయకులు ఐలయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# కుల గణన,వర్గీకరణ విషయాల్లో ప్రభుత్వం సంచలన నిర్ణయం

## బీసీ,ఎస్సీ సంఘాల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బాణాసంచా పేల్చి సంబరాలు చేసిన కాంగ్రెస్ నాయకులు



**కాటారం,ఫిబ్రవరి 5 నవభూమి :** మంగళవారం రోజున తెలంగాణ శాసనసభ లో రెండు చరిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్న విషయం అందరికి తెలిసిన విషయమే,ఎన్నో ఏళ్ళు గా పెండింగ్ లో ఉన్న బిసి కుల గణన ను,ఎస్సీల వర్గీకరణ విషయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు చరిత్రలో నిలిచి పోతాయని మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు.సమాజం లో రెండు ప్రధాన వర్గాలు బిసిలు,ఎస్సీ లు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న కుల గణన,వర్గీకరణ కార్యక్రమాలు కార్యాచరణకు సిద్ధమయ్యాయి.ఈ సందర్బంగా వర్గీకరణను ముందుకు తీసుకు వచ్చిన కాంగ్రెస్ పార్టీ కి ఈ నేపథ్యంలో కాటారం మండల కేంద్రం గారెపల్లి చౌరస్తాలో బుధవారం రోజున సాయంత్రం తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దు ద్దిల్ల శ్రీధర్ బాబు,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,ఉప సంఘం చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి,కో చైర్మన్ దామోదర్ రాజ నర్సింహ,సభ్యులు పొన్నం ప్రభాకర్,సీతక్క,ఎంపీ మల్లు రవి లకు శుభాకాంక్షలు,ధన్యవాదాలు తెలుపుతూ, బాణాసంచా కాల్చి సంబరాలు భారీ ఎత్తున చేసుకొన్నారు.ఈ కార్యక్రమాల్లో బీసీ సంఘాల నాయకులు,ఎస్సీ,ఎస్టీ సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,మహిళా సోదరి మణులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, నాయకులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ తల్లి దేవాలయానికి రహదారి ఏర్పాటు చేయాలి

**మహాముత్తారం,ఫిబ్రవరి 5 నవభూమి, :** మహాముత్తారం మండల కేంద్రంలో గల పరమ పవిత్రమైన గ్రామ దేవత శ్రీ శ్రీ పోచమ్మ తల్లి గుడికి దారి ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు,భక్తులు కోరుతున్నారు.మహాముత్తారం గ్రామం వెలసిన వేలాది సంవత్సరాల నుండి గ్రామ దేవత శ్రీ శ్రీ పోచమ్మ తల్లి గ్రామంతో పాటు వెలసి,భక్తులను కంటికి రెప్పలా కాపాడుతూ,గ్రామాన్ని రక్షించే పోచమ్మ తల్లి చెట్టు కింద కొలు వైంధని,ఇట్టి విషయాన్ని 20 సంవత్సరాల క్రితం గమనించిన గ్రామ భక్తులు లింగమల్ల జ్యోతి - శంకరయ్య టీచర్స్,కీర్తిశేషులు లింగమల్ల పెద్ద సమ్మయ్య గారి జ్ఞాపకార్థం వీరి బందువులు లింగమల్ల వెంకటస్వామి,లింగమల్ల పోచయ్య,గ్రామ భక్తుల కోరిక మేరకు,20 సంవత్సరాల క్రితం సుమారు ఒక లక్ష యాభై వేల రూపాయలతో స్వంతగా భక్తి శ్రద్ధలతో దేవాలయాన్ని నిర్మించారు.ఈ గుడి నిర్మాణం తర్వాత మా జీవితంలో గొప్ప మార్పు జరిగింది అని దాతలు ఆనందాన్ని వ్యక్తం చేశారు.కష్టంలో ఉన్న ప్రతి ఒక్కరికీ గ్రామ దేవతలు ఆశీర్వాదం అందిస్తు,అందరీ ఆపదలు , కష్టాలను తొలగించడం జరుగుతుంది అని,గుడికి వెళ్ళి పోచమ్మ తల్లి మొక్కులు తీర్చుకోవడానికి వర్షాకాలంలో రహదారి లేక ఆపదలో ఉన్న భక్తులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మండల కేంద్రములో ఉన్న గ్రామ దేవత పోచమ్మ తల్లి గుడికి వెళ్ల డానికి దారి ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.



# స్త్రీనిధి రుణాల రికవరీ శాతాన్ని మరింతగా పెంచాలి

### సమాచార సంక్షిప్త పరికారాలను ఈపాస్ మెషిన్లను ఎంతో జాగ్రత్తగా వినియోగించాలి: జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ నవభూమి ప్రతినిధి ఫిబ్రవరి 05** స్త్రీనిధి రుణాల రికవరీ శాతాన్ని మరింతగా పెంచాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అధికారులను ఆదేశించారు.బుధవారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లాగ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన వీఓఏలు, డీపీఎంలతో రుణాల రికవరీకి జిల్లాకు కేటాయించిన సమాచార సంక్షిప్త పరికారాలపై(ఈ పాస్ మేషిన్స్) శిక్షణా కార్యక్రమాన్నినిర్వహించారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ఈనెల 10వతేదిన రాష్ట్రస్థాయి అధికారులుజిల్లాకురానున్నట్లు వెల్లడించారు.ఈనేపథ్యంలో స్త్రీనిధి రుణాల రికవరీ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయొక్క రుణాల రికవరీ శాతాన్ని మరింతగా పెంచాలని సూచించారు.అలాగే రుణాల విషయంలో ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా ఈ సమాచార సంక్షిప్త పరికరాల(ఈపాస్ మేషిన్స్)ద్వారా పూర్తివివరాలను నిశితంగా ఆన్లైన్లో నమోదు చేయాలని ఆదేశించారు. ఈక్రమంలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అత్యంత జాగ్రత్తగా వీటిని ఉపయోగించాలని తెలిపారు.అనంతరం ఈపరికరాలను(ఈపాస్ మెషిన్స్)వీఓఏలకు కలెక్టర్ పంపిణీ చేశారు.అంతకుముందు ఈ పరికరాల (ఈ పాస్ మేషిన్స్) వినియోగంపై క్షుణ్ణంగా వీఓఏలకు శిక్షణ ఇచ్చి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ వసంత జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు లక్ష్మీ, కార్యదర్శి కృపారాణి, స్త్రీనిధి ఆర్ఎం నిర్మల, డీపీఎంలు, వీఓఏలు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో కలకలం సృష్టిస్తున్న మావోయిస్టు లేఖ..

**హనుమకొండ-నవభూమి:** అజాం జాహి మిల్లు భూములు అన్యాక్రాంతం అయ్యాయంటూ మావోయిస్టులు విడుదల చేసిన లేఖ కలకలం సృష్టిస్తోంది. అజాం జాహి మిల్లు కార్మికులకు సంబంధించిన భూములను కొత్త మంది వ్యక్తులు అమ్ముకున్నారంటూ జయశంకర్, మహబూబాబాద్, వరంగల్, పెద్దపల్లి డివిజన్ కమిటీ కార్యదర్శి వెంకటేశ్పేరుతో లేఖ విడుదలైంది. హైకోర్టు న్యాయవాది చిక్కుడు ప్రభాకర్, వరంగల్ వాసి సుద్దాల నాగరాజు మిల్లుకు సంబంధించిన కార్మిక భవనం, భూమి విషయంలో తప్పుడు పత్రాలు సృష్టించారని మావోయిస్టులు లేఖలో పేర్కొన్నారు. ఆ పత్రాలతో కార్మికుల భూమిని నమశ్శివాయ అనే వస్త్ర వ్యాపారికి అమ్మేశారని ఆరోపించారు. అజాం జాహి మిల్లుకు సంబంధించిన భూములు, భవనంతోపాటు విలువైన డాక్యుమెంట్లను సైతం అమ్మేశారని ఆరోపించారు. వరంగల్కు చెందిన సుద్దాల నాగరాజు అసంఘటిత కార్మిక సంఘం పేరుతో చలామణి అవుతూ అక్రమంగా ఆస్తులు కూడబెట్టాడని ఆగ్రహించారు. నేటి కాంగ్రెస్ ప్రభుత్వం అజాం జాహి భూముల కబ్జాదారులను శిక్షించకుండా కొమ్ముకాస్తోందంటూ మండిపడ్డారు. పోలీసులకు కార్మికులు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కబ్జాదారులపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని ఆ భూమిని తిరిగి కార్మికులకు అప్పగించాలని డిమాండ్ చేశారు. ప్రజలు, ప్రజాస్వామికవాదులు కార్మికుల పోరాటానికి మద్దతు ఇవ్వాలని పేర్కొన్నారు. కాగా, రాజకీయ, వ్యాపార వర్గాల్లో మావోయిస్టుల లేఖ కలకలం రేపుతోంది.




### ఇందిరమ్మ ఇండ్లు అర్హులకు మంజూరు అయ్యేలా

# పక్కా పర్యవేక్షణ చేపట్టాలి

◆ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వి.సి.గౌతమ్




**జనగామ నవభూమి ఫిబ్రవరి 05** ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు గ్రామాలలో స్వీకరించిన ఎల్1ఎల్2 ఎల్3 దరఖాస్తు లను పక్కాగా పర్యవేక్షణ చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు.బుధవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల స్వీకరణపై జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వ హించారు.ప్రభుత్వ మార్గ దర్శకాలను హౌసింగ్ అధికారులు, ఎంపీడీఓలకు తెలియజేస్తూ అవగాహన కల్పించారు.ఎల్-1నివేదికలో సొంత ఇంటి స్థలం ఉన్న అర్హులైన లబ్దిదారుల పేర్లు నమోదు చేయాలని ఎల్-2 నివేదికలో ఇంటిస్థలంలేని వారి లబ్దిదారుల పేర్లు తీసుకోవాలన్నారు.అర్హులు కానివారు ఎల్-3 నివేదికలో నమోదు చేయాలన్నారు. మండలానికి ఒక గ్రామం చొప్పున సేకరించి లబ్దిదారులలో అర్హులైన వారిపేర్లు ఎల్3లోఉంటేఎల్-1లోకి తీసుకోవాలని సూచించారు.లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలని,ఎటువంటి తప్పులు లేకుండా పారదర్శకంగా నివేదిక రూపొందించిఅందించాలన్నారు. అనర్హులకు మంజూరు జరిగితే భాద్యులవుతారన్నారు. ఇందిరమ్మ ఇల్లు600 ఎస్ఎఫ్టీ కన్నా ఎక్కువ కాకుండా 400ఎస్ఎఫ్టీ తక్కువ కాకుండా ఇందిరమ్మఇల్లు నిర్మించడం జరుగుతుందని అన్నారు.అంగన్ వాడి ఆశవర్కర్లు వంటి ఔట్ సోర్సింగ్ సిబ్బంది ప్రభుత్వ నిబంధనల మేరకు అర్హులేనని తెలియజేసారు.గతంలో మంజూరైన ఇండ్లు పక్కాగా నిర్మించు కునేందుకు మరమ్మతులు చేపట్టేందుకు అదనంగా పెంచుకునేందుకు, ఇంటిపై మరో ఇల్లు నిర్మించుకునేందుకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు ఇవ్వరాదన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ (స్థానికసంస్థలు) పింకేష్ కుమార్అధికారులతోమాట్లాడుతూ,జిల్లాలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కొరకు ఒక లక్ష 43వేల187 దరఖాస్తులను స్వీకరించడం జరిగిందన్నారు.ప్రతి మండలానికి ఒక గ్రామాన్ని ఎంపిక చేయడం జరిగిందని ఆగ్రామంలో స్వీకరించిన ఎల్ 1, ఎల్ 2, ఎల్ 3 దరఖాస్తులలో అర్హులైన వారు ఉంటే ఎల్3 నుండి ఎల్1 లో చేర్చాలన్నారు. ఫిబ్రవరి 20వ తేదీలోగా జిల్లాలో అన్ని గ్రామాలలో దరఖాస్తుల పరిశీలన చేపట్టి వేగవంతంగా పూర్తిచేయాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్లో హౌసింగ్ పి.డి.మాతృ నాయక్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, హౌసింగ్ డి.ఈ.లు బజరంగ్ లాల్ సాయిరాం రెడ్డి చంద్రశేఖర్, ఎంపీడీఓ లు,తదితరులు పాల్గొన్నారు.

# రూ.1.60 కోట్ల విలువైన డ్రగ్స్ స్మగ్లింగ్

**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** హైదరాబాద్లో సరఫరా చేసేందుకు ఢిల్లీ నుంచి డ్రగ్స్ తీసుకొచ్చిన ఓ నైజీరియా దేశస్థుడిని హైదరాబాద్ నార్కోటిక్ ఎన్ఫోర్స్మెంట్ వింగ్ (హెచ్న్యూ) పోలీసులు అరెస్టు చేశారు. అతని వద్ద రూ.1.60 కోట్ల విలువైన 1300 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్ను స్వాధీనం చేసుకున్నారు. ఈ వివరాలను హెచ్న్యూ డీసీపీ వైవీ సుదీంద్ర బుధవారం విలేకరులకు వెల్లడించారు. హైదరాబాద్లో డ్రగ్స్ సరఫరా చేసేందుకు పెడ్లర్లు వచ్చారనే సమాచారం మేరకు రంగంలోకి దిగిన హెచ్ న్యూ ఇన్స్పెక్టర్ డానియల్, లంగర్హౌస్ డీఐ రాజేంద్రప్రసాద్ బృందాలు.. లంగర్హౌస్ బాపుఘాట్ వద్ద ఓ నైజీరియా దేశస్థుడిని అదుపులోకి తీసుకున్నాయి. అతని వద్ద 1300 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నాయి. పట్టుబడిన వ్యక్తి ఒలీవర్ ఒగోచుకువ్ అలియాస్ జాన్సన్ అలియాస్ జాన్ అలియాస్ ఎంజీగా గుర్తించారు.

ఢిల్లీలో ఉండే మరో స్మగ్లర్, నైజీరియా దేశస్థుడైన ఒయిబో ఆదేశాల మేరకు ఒలీవర్ డ్రగ్స్ తీసుకుని హైదరాబాద్ వచ్చాడు. నైజీరియా నుంచి పెద్ద మొత్తంలో డ్రగ్స్ దిగుమతి చేసుకునే ఒయిబో.. ముంబై, బెంగళూరు, హైదరాబాద్ వంటి నగరాల్లో స్థిరపడిన నైజీరియన్లకు మాత్రమే వాటిని అధిక మొత్తాల్లో సరఫరా చేస్తుంటాడు. ఇలా ఢిల్లీ నుంచి డ్రగ్స్ తీసుకుని హైదరాబాద్ వచ్చిన ఒలీవర్.. వాటిని ఎవరికి అందజేయాలనే విషయంలో ఒయిబో ఆదేశాల కోసం ఎదురుచూస్తుండగా పోలీసులకు చిక్కాడు. కాగా, 2009లో బిజినెస్ వీసాపై భారత్కు వచ్చిన ఒలీవర్ తొలుత వస్త్ర వ్యాపారం చేసి ఆ తర్వాత





డ్రగ్స్ స్మగ్లర్గా మారాడు. హెరాయిన్ స్మగ్లింగ్ చేస్తూ ఢిల్లీ పోలీసులకు చిక్కి ఆరేళ్లు జైలు శిక్ష కూడా అనుభవించాడు. 2013లోనే వీసా గడువు ముగిసినా ఒలీవర్ భారత్లో అక్రమంగా ఉంటున్నాడు. ఒలీవర్ సెల్ఫోన్ డేటా ఆధారంగా ప్రధాన స్మగ్లర్ను పట్టుకునేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు.

**వ్యాపార విస్తరణ కోసం వచ్చి...**

హైదరాబాద్ సహా దేశంలోని వివిధ నగరాల్లో నమోదైన పలు డ్రగ్స్ కేసుల్లో ప్రధాన నిందితుడైన మౌస్సా కమారా అలియాస్ రోమియో హెచ్న్యూ పోలీసులకు చిక్కాడు. హైదరాబాద్లో ఆగిపోయిన తన వ్యాపారాన్ని మళ్లీ విస్తరించేందుకు ఓ ఏజెంట్ను నియమించుకునేందుకు నగరానికి వచ్చి టోలీచౌకి పారామౌంట్ వద్ద పోలీసులకు దొరికిపోయాడు. సౌత్వెస్టు జోన్ డీసీపీ చంద్రమోహన్, హెచ్న్యూ డీసీపీ సుదీంద్ర ఈ వివరాలు వెల్లడించారు. ఆఫ్రికాలోని గినియా దేశానికి చెందిన రోమియో నాలుగేళ్ల క్రితం మెడికల్ వీసాపై ముంబై వచ్చాడు. ముంబై విమానాశ్రయంలో కొకైన్తో పట్టుబడి ఆరు నెలలు జైలులో ఉన్నాడు. జైలు నుంచి విడుదలయ్యాక బెంగళూరులో మకాం ఏర్పాటు చేసుకుని హైదరాబాద్ సహా దేశంలోని పలు నగరాలకు డ్రగ్స్ సరఫరా మొదలుపెట్టాడు. సూడాన్కు చెందిన హనీన్ ద్వారా రోమియో హైదరాబాద్కు డ్రగ్స్ పంపేవాడు. అయితే, గత అక్టోబరులో హనీన్ పోలీసులకు దొరకడంతో రోమియో వ్యవహారం బయటికొచ్చింది. నాటి నుంచి రోమియో పరారీలో ఉండగా అతని కదలికలపై పోలీసులు నిఘా పెట్టారు. అయితే, నెలలుగా వ్యాపారం నిలిచిపోవడంతో హనీన్ స్థానంలో మరొక ఏజెంట్ను నియమించుకునేందుకు రోమియో సోమవారం హైదరాబాద్ వచ్చాడు. దీంతో అప్రమత్తమైన పోలీసులు నిఘా పెట్టి రోమియోను అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు.